కథ

# చూపు

స్వాతీ శ్రీపాద

ఉలిక్కి పడి నిద్రలేచింది అల.

పెళ్ళి మాట ఎత్తినప్పటినుండీ ఇదే వరస.

పీడకలలా గతం ప్రతి రాత్రీ పీడించడమే !

ఎప్పుడో చిన్నప్పుడు జరిగిన ఘాతుకం మళ్ళీ మళ్ళీ గుర్తొస్తూ...

ఎలా? ఎలా మర్చిపోవాలి !

× × × × × ×

బెరుకు బెరుగ్గా చీకటి మసకలో ఆకారాలను ఊహించుకోవడం ఆరంభించింది. ఆ పక్కన చిన్నత్త, ఈ పక్కన చిన్న చెల్లెలు అందరి మధ్యలో ఉన్నా.... ఎందరిలో ఉన్నా చీకటి భూతం వుందిగా, క్రౌర్యంగా బరువైన పొగ మేఘంలా ఆక్రమించుకుందుకు... ఒక బెడ్ రూమ్, ఒక హాలు ఓ చిన్న వంటగది మరో చిన్న రూమ్...ఇవీ ప్రభుత్వం అందించిన వసతి సౌకర్యాలు.

అలకు తన మిత్రురాళ్ళ ఇళ్ళకు వెళ్ళినప్పుడు ఎంతో ఈర్ష్యగా అనిపించేది. పెద్ద పెద్ద ఇళ్ళు, ఇంటిచుట్టూరా తోట, ఒక సర్వెంట్, ఒక వంట మనిషి ఇంకా అనఫీషియల్‌గా ఎందరో... గాజు బొమ్మల్లా అతి నాజూగ్గా తన స్నేహితులు.. అవును! వాళ్ళు ఆఫీసర్ల పిల్లలు మరి. తన తండ్రి కేవలం ఎయిర్ మాన్. తండ్రి మాట మనసుకు చేదుగా తగిలింది. తండ్రులంటే ఎంత ప్రేమగా వుంటారు?

కూతురికి మనసునొచ్చుకున్నా తండ్రి కంట రక్తం చిమ్ముతుంది.

డెలికేట్ డాల్ మాదిరి నడిస్తేనే కూతురెక్కడ కందిపోతుందోనని స్కూల్‌కి బండి మీద తెచ్చి వదులుతారు.

తెల్లగా మిల మిల లాడుతూ దంతపు బొమ్మల్లా... ఒక్కసారి తనవైపు తను చీకట్లోనే చూసుకుంది. చీకటికి కళ్ళుంటే తనను హేయంగా చూసేదేమో? నల్లగా అట్టలట్టలుగా ఒళ్ళు..

స్కూల్లో సైన్స్ చదువుకుంటోంది..అంతో ఇంతో లోకజ్ఞానమూ వుంది. డ్రై స్కిన్ కావడం వల్ల ఒంట్లో తేమ తగ్గి బీటలు వారినట్టున్న చర్మంలో ఫంగస్ క్రిములు చేరి తెల్లమచ్చలు... శోభి అనీ శుభకరమనీ అందరూ అనుకోవడం- వారి అవిద్యకు అమాయకత్వానికీ నవ్వాలో ఏడవాలో తెలిసేది కాదు. దానికి తోడు శీతాకాలం చలికి పెంకుగట్టే చర్మం రంగు... పగిలిన నల్లకుండ ముక్కలు గుర్తొచ్చేవి.. అయినా ఈ చీకటి భూతానికి తనంటేనే ఎందుకంత ప్రేమ... చిమ్మచీకట్లో కన్నుపొడుచుకున్నా ఏమీ కనబడని అంధకారంలో... అబ్బ తలుచుకుంటేనే రక్తం గడ్డకట్టిపోతుంది...

ఇందాకిందాకే జరిగినట్టు అనిపిస్తుంది... మంచి గాఢ నిద్ర...ఆ నిద్రలోనే ఒళ్ళంతా అదిమి పట్టి...ఏదో వెదుకులాట...నిద్రలోనూ ఇంకా ఇప్పుడిప్పుడే పొడసూపుతున్న ఎదను ఎవరో అదిమి పట్టిన బాధ.. విదుల్చుకుందామన్నా ఉహూ...

మరో పక్క నిద్రలో పైకి పోయిన గౌన్ కింద అండర్ వేర్ కిందకు లాగుతూ.. అప్రయత్నంగానే వారించబోయినట్టు గుర్తు... కాని ముందుకొచ్చిన చెయ్యిని అలాగే వెనక్కు విరిచి..మోచెయ్యి దగ్గర విరిగిపోతున్నంత బాధ.. అంతలోనే...చిన్న గీతముందు పెద్ద గీత మొలిచినట్టు.. ఎక్కడో చెప్పుకోలేని చోట భగ్గుమన్న కోత...

"అత్తా..."

పిలిచాననుకుంది కాని.. పెదవి కదలక ముందే... పళ్ళకు గట్టిగా అదిమి పట్టిన రాక్షస హస్తాలు... ఇదేనేమో చచ్చిపోవడం.. ఇదేనేమో నరకం అనుకున్నా ఎంత పెనుగులాడి నా... ఓడి పోయి నిస్సత్తువగా లొంగిపోయాక... ఏం జరిగిందో.. ఎప్పటికి స్పృహ వచ్చిందో తెలీదు... పీడ కలా...పీడకలేనా?

అయితే కిందంతా జిగురు జిగురుగా... లేచి బాత్ రూమ్‌కి వెళ్ళాలన్నా భయంగా వుంది. గట్టిగా ఏడవడానికి ధైర్యం చాలలేదు... చీకట్లోకి కళ్ళు గుచ్చి గుచ్చి చూస్తూ జీభూతాన్ని వెతకాలని ప్రయత్నించింది. ఉహు ! భూతం కాదు ఇంకా కాళ్లల్లో ఒణుకు...ఎక్కడో ఆగని జ్వాలలా మంట తెలుస్తూనే ఉన్నాయి. బాధ ఓర్చుకోలేక అటూ ఇటు కొట్టుమిట్టాడింది.

అత్త మేలుకునే ఉన్నట్టుంది. లాలనగా మీద

చెయ్యేసి దగ్గరక లాక్కుంది..

"చిన్నత్తా" గొంతువణికింది..

ఏదో చెప్పబోయింది.

"భూతం వచ్చిందా?"

"అవునత్తా భూతం నన్ను.."

"గట్టిగా మాట్లాడకు...ఆ భూతం ఇదివరకే మా అందరినీ... చిత్రహింసలు పెట్టింది. ఈ రోజు నీ వంతు..."

"అవునా..."

"ఊ"

"ఎక్కడా ఈ విషయం చెప్పకు...భూతం చంపేస్తుంది.."

"అత్తా నిజంగా భూతమేనా...." ఏదో అనుమానం

"ఉష్ ! మాట్లాడకు..."

తెల్లారాక కూడా రక్తం చూసుకొని బాధ తలచుకుని దయ్యమనే నమ్మింది. అది మొదలు అప్పుడో ఇప్పుడో భూతం అలా దాడి చేస్తూనే వుంది.

ఇవ్వాళ స్కూల్లో టీచర్ ఆడపిల్లలతో విపులంగా మాట్లాడే వరకూ అలానే నమ్మింది.

కాని ఇంట్లో వున్న మగవాడు తండ్రి ఒక్కడే! అదే నిజమయితే... కాపాడవలసిన తండ్రే కాలకింకరుడైతే......

నిద్ర పట్టడం లేదు ఏం చెయ్యాలి...అమ్మ ఒక చిన్న దీపమయినా వుంచదు... కటిక చీకటిలో.... ఏదో అడుగుల శబ్దం

మళ్ళీ భూతం వస్తోందా? ఇవ్వాళ దీని అంతేమిటో తేల్చి పారెయ్యాలి ఏదైతే అది అవుగాక.. ఎంతో స్థైర్యం కూడా గట్టుకుంది అల. ఎదుర్కోనేందుకు సిద్ధపడింది. కాని ఈ రోజు భూతం తన వైపు రావడం లేదు.

ఎడం వైపు తడిమింది. అత్త మామూలుగానే నిద్రపోతోంది..

కుడివైపు చెల్లెలు సీమ..అరె చేతికి తగల ట్లేదే.. ఒకసారి దొర్లి చెయ్యి చాపింది

అల ఊహ నిజమే ఉక్కిరి బిక్కిరౌతూ తన్నుకుంటోంది సీమ... దానిపై పెను భూతం మరింక ఆగదలచుకోలేదు అల.

ఒక్కంగలో దూకి దొరికిన భుజాన్ని కండలూడి వచ్చేలా కొరికింది.

"రాక్షసి ముండా..." తండ్రి భీకరమైన అరుపు.. నోటికి ఉప్పగా తగిలిన రక్తం కన్న వెగటుగా తోచింది అతని గొంతు..

"రావే.. రా వచ్చి లైట్ వెయ్యి నీ దరిద్రపు కూతురి నిర్వాకం చూసుకో.. ఎక్కడ చచ్చావు రోగిష్టి మొఖమా?"

బిత్తరపోయిన అల కొయ్య బారిపోయిన సీమ నిర్లిప్తంగా వాళ్ళ చిన్నత్త చూస్తుండగానే లైట్ వెలిగింది...

అతని భుజం మీదినించి ధారలుగా కారుతూ రక్తం ఎక్కడ తూలిపోతానో అన్నట్టు ద్వారం వట్టుకునించున్న తల్లి మొహం పాలిపోయింది..

అల వంక ఒకసారి క్రూరంగా చూసి లోపలి గదిలోకి వెళ్ళిపోయాడు భీకరంగా కనిపిస్తున్న అల తండ్రి.

"ఎంత పని చేసావే రాక్షసి.." ఏడుస్తూ లోపలకు వెళ్ళింది తల్లి.

చిన్నత్త వంక చూసింది అల. అపరాధిలా తలవంచుకుంది ఆమె.

"అత్తా...ఈ భూతం నాన్న అని నీకు తెలుసా?"

"......"

"చెప్పు అత్తా......"

"నాకే కాదు అలా...పెద్దత్తకూ..వైశాలి అత్తకూ, పెద్దమ్మడుకూ బంగారుకూ చిన్నారికీ .. అందరికీ తెలుసు..." నెమ్మదిగా వచ్చింది జవాబు

"అత్తా..."

"అవును మా అక్కజెళ్ళెళ్ళం, మీ అక్కజెళ్ళెళ్ళూ అందరూ బాధితులే..."

"మరి మరి ఎందుకు ఊరుకున్నారత్తా..."

"ఊరుకోక ఏం చెయ్యాలి.... మీరు పుట్టిన పుడు మీ అమ్మకి వీలుకానప్పుడు ఈ అరాచకం సాగుతూనే వుంది. ఐదుగురూ ఆడపిల్లలు చాలదు కొడుకు కావాలి... ఏడాదికి రెండుసార్లు ఆడపిల్ల అనగానే అమ్మకు అబార్షన్ చేయిస్తాడు

అమ్మ వంట్లో ఏం మిగిలింది ప్రాణం తప్ప.. అమ్మకు తెలుసివన్నీ.. పెద్దత్త గట్టిగా ఎదురు తిరిగినప్పుడే అమ్మ దాని కాళ్ళు పట్టుకుని బ్రతి మాలింది...ఏం జరిగినా లోపలగుట్టగా వుంటుంది.. కాదంటే బయట తిరుగుళ్ళకు మరిగితే మనకు కూడూ గుడ్డా కూడా వుండావంటూ... ఏళ్ళుగా సాగుతున్న కథ ఇది.."

# నడక కడ్డంగా

## బండ్ల మాధవరావు

ఒక్కోసారి వాడంతే
విస్తరిస్తున్నట్లే కనబడతాడు
నిరంతరం
తనను తాను పెళ్లగించుకొంటూనే
చేతులు చాస్తుంటాడు
చిగుళ్లను చిదిమేస్తూనే
విశాలమవుతుంటాడు
పాదుకట్టి
ఇన్ని నీళ్ల చిలకరించి
ఎదుగుదలకు దోహదం చేస్తుంటానా
కత్తెర్లతో హఠాత్తుగా ప్రత్యక్షమవుతాడు
ఎప్పుడైనా
రెండు విరిగి పోయిన కర్రల్ని అతికించి
వాడి చేతికో ఊతమవుతానా
నడకకడ్డంగా
ఎదుర్రాయిలా నిలుస్తాడు
కళ్లు విప్పార్చి
చూపు సుదూర శుభ్ర విషయాలపై నిలిపి
నన్నూ లోకాన్నీ
రిపేరు చెయ్యడానికి
పనిముట్ల కోసం వెతుకుతుంటానా
అదాటుగా ఎటునుంచి వస్తాడో తెలియదు
ఇసుకరేణుపై కంట్లో గుచ్చుకుంటాడు
వాడు ఉన్నత శిఖరాలనందుకొనేందుకు
నామీదగా నడిచి వెళ్లటానికి
నన్ను నేను నిచ్చెనగా మార్చుకుంటానా
వాడు ఓ రంపంతో
నాలోని మెట్లను కోస్తుంటాడు
సుదూర మార్గాన్ని
విశాలం చేసే క్రమంలో
నన్ను నేను రోడ్డుమీద పరుచుకుంటూ
ముందుకెళుతుంటానా
వాడు ఎక్కడో ఓ చోట మందు పాత్రై పేలతాడు
ఎప్పుడూ నడకకడ్డంగా నిలిచే
వాడిని
వేర్లతో సహా పీకేయాలి
తిరిగి తిరిగి మొలవకుండా
తుదముట్టించాలి

"అత్తా..ఈ రోజు చివరకు సీమను.." వెక్కెక్కి ఏడ్చేసింది అల..

"ఇలాంటి తండ్రులు కూడా వుంటారా అత్తా..." రాత్రి ఎలా గడిచిందో తెలియనేలేదు.

అన్యమనస్కంగానే స్కూల్‌కి వెళ్ళింది అల. క్లాస్‌లో ఒక్క ముక్క చెవికి ఎక్కడం లేదు. లేచి వెళ్ళి స్టాఫ్ రూమ్‌లోకి తొంగి చూసింది సైన్స్ టీచర్ ఒక్కరే ఉన్నారు తడబడుతూ వెళ్ళి నిల్చుంది

"ఏం కావాలి అలా..?

చల్లటి ఆ స్వరం వినగానే ఎక్కెక్కి ఏడ్చేసింది...

విషయం చాలా గుట్టుగా ప్రిన్స్‌పాల్‌కు అక్కడ్నించి ఏఓసీకి చేరింది.

పదిసార్లు ప్రశ్నించినా అల మళ్ళీ మళ్ళీ అదే చెప్పే సరికి అతనికి నమ్మకం కుదిరింది. ముందుగా అల తల్లి అన్ని కట్టుకథలంటూ కొట్టి పారెయ్యాలని చూసినా "నువ్వు తల్లివి ఈ పిల్లలను కాపాడగలిగిన దానవు నువ్వొక్కతెవె అనగానే బోరుమంటూ జరిగినదంతా నిజమేనని, ఇప్పుడూ అతని జీతం రాకపోతే ఇంట్లో జరిగిన అత్యాచారాలు బయట జరుగుతాయని వాపోయింది.

"అమ్మా..మా జీవితాలు ఎలాగూ నాశనమయినాయి కనీసం సీమనైనా కాపాడు" అల వేడుకుంది.

× × ×

"తరువాత..." కౌన్సిలింగ్ ఇచ్చే సుజాత స్వరం మృదువుగా పలికింది. నాన్నను మెంటల్ హాస్పటల్‌కి పంపి, ఆయన జీతం ఇంటికే పంపే షరతు మీద అమ్మను ఒప్పించి నాన్నను తీసుకువెళ్ళారు.. కాని మూడో రోజే నాన్న ఆసువత్రి లోగిలిలో చెట్టుకు ఉరేసుకున్నాడు..

మా అందరి జీవితాలకూ లోటు లేకుండా ఏఓసి గారు ఏర్పాటు చేసినా.. నాన్న చావుకు నేనే కారణమేమోనని ఏమూలో...పిరికి భావన...

మలినమై పోయానన్న వేదన ..పెళ్ళిలా చేసుకోను.. అతన్ని వంచించడమే కదా అన్న అపరాధ భావం..."

"......"

"అందరిలా జీవితంలో స్థిరపడాలని ఉన్నా..."

"అలాగారూ చెప్పడం చాలా సులభం అని అంటారు గానీ ఒక్క మాట...చిన్నప్పటి నుండీ నేర్చుకున్న పతివ్రతా పాఠాలను ప్రతినిమిషం వల్లించుకుంటూ.. జీవితాన్ని ఆ చట్రంలో బిగించుకుంటూ వస్తున్నాం కనక అలాగనిపిస్తుంది, మీరు చెప్పక పోయినా గ్రహించగలను మీ అమ్మగారే మిమ్మల్ని నిందించి వుంటారు... మాటిమాటికి నతాయించి వుంటారు. మీ వల్లే ఆయన ఉరివేసుకున్నాడని..కాని ఒక మానసిక రోగిని ఎందరి జీవితాలతోనో ఆడుకున్న రోగ పీడితుణ్ణి ఎన్నాళ్ళిలాగ భరించగలరూ? మీ చెల్లాయి... ఆ పైన ఇరుగు పొరుగుల పిల్లలు....దానికి ఎక్కడోక్కడ భరత వాక్యం పలకాలిగా?

అలాగని ఈ రోజు నేను చెప్పగానే మీరు మారిపోతారని నేను హామీ ఇవ్వను...కాని నా నమ్మకం ఆర్నెల్లకో ఏడాదికో కొంచెం కొంచెగా మీలో మార్పు తథ్యం...దృష్టి మార్చుకొని చూపు సవరించుకోవాలి, అంతే !"

చూపు సవరించుకుందుకు సంసిద్ధమవుతూ తలూపింది అల.


దీపావళి శుభాకాంక్షలతో...



నూకల లింగమూర్తి
వ్యవస్థాపకులు

సుధీర్ టింబర్ డిపో
శ్రీ వెంకట వంశీకృష్ణ ట్రేడర్స్
కామధేను టింబర్ డిపో

Tel : (O) 232693
232393
(R) 232893
Fax : 08676 - 232593
Cell : 94401 58793
98489 10892

తోట్లవల్లూరు రోడ్,
యాకమూరు-521165
కృష్ణాజిల్లా.

మా వద్ద మనదేశంలోని మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, ఒరిస్సా, అస్సాం, బెంగాల్ మరియు ఇతర రాష్ట్రముల నుంచి ఖరీదు చేయబడిన అతి నాణ్యమైన టేకు, వేగిస, బందారు గుగ్గిలం మరియు మహారాష్ట్ర నుండి ఖరీదు చేయబడిన వేప సైజులు హోల్‌సేల్ మరియు రిటైల్‌గా సప్లయ్ చేయు అతి పెద్ద సంస్థ. ఏ రోజు ఆర్డరు ఆ రోజే డెలివరీ చేయబడును. చిత్రీ మిషనుల సౌకర్యము కలదు. అతి తక్కువ ఖర్చుతో డెలివరీ సౌకర్యము. ఆ జనరేటర్ సౌకర్యము కలదు.